# మనుగడకు విద్య ఎంతో అవసరం

**ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి**

కొడపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, విద్యార్థుల నృత్యప్రదర్శన

నర్సాపూర్, మార్చి 14 : మానవ మనుగడకు విద్య ఎంతో అవసరమని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. నర్సాపూర్ పట్టణంలోని అక్షర ది ప్లానెట్ స్కూల్ లో ద్వితీయ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో అక్షర స్కూల్ చైర్మన్ రామ్మోహన్‌రావు, వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఎల్లంకి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ సందీప్, మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్ నయీమొద్దీన్, బీఆర్ఎస్ నాయకులు భిక్షపతి, జగదీష్, సుధాకర్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**విద్యతోనే ఉజ్వల భవిష్యత్**

కౌడపల్లి, మార్చి 14 : విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, క్రమశిక్షణతో విద్య అభ్యసించి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. కౌడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సునీతారెడ్డి, కాంగ్రెస్ నాయకురాలు చిలుముల సుహాసినిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాధాకృష్ణ, ఎంపీటీసీలు మంజులాశివాంజనేయులు, ప్రవీణ్‌కుమార్, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ జగన్, వైస్ చైర్మన్ మల్లి వీణా శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో కరిముల్ల, బీఆర్ఎస్ మండలా ధ్యక్షుడు సారా రామాగౌడ్, నాయకులు నవీన్‌కుమార్, సందీప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి పూజలు

నార్సింగి మండలకేంద్రం పెద్దమ్మ వార్షికోత్సవంలో పాల్గొన్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

చేగుంట, మార్చి 14 : నార్సింగి మండల కేంద్రంలో పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. గురువారం దేవాలయంలో హోమం, పెద్దమ్మపై ద్విరాజుల కల్యాణం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఉత్సవాల్లో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, సభ్యులు కిష్టయ్య, యాదగిరి, బోశ్శ శ్రీనివాస్, తాటికొండ సిద్ధు, కుక్కల రాములు, గడ్డమీది నర్సింహులు, స్వామి, చంద్రం, గుర్రాల స్వామి, కిష్టప్పగారి ఆంజనేయులు, రాజు, శ్రీకాంత్, ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడు బాబీ(శవన్) పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే పరామర్శ**

నార్సింగి సొసైటీ చైర్మన్ శంకర్‌గౌడ్ మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని, ఆయన కుటుంబానికి అండగా ఉంటామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం నార్సింగి సొసైటీ చైర్మన్ శంకర్‌గౌడ్ దశదిన కర్మకు ఎమ్మెల్యే హాజరయ్యారు. నార్సింగి మండలం వల్లూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్త ఆనందాస్ మహేశ్, నార్సింగి మండలం బీంరావ్‌పల్లిలో ఇప్పకింది కలమ్మ కుటుంబాలను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పరామర్శించి, ఆర్థికసాయం అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బాబు, ఎంపీపీ సబీతారవీందర్, జడ్పీటీసీ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ సుజాతాశంకర్, పీఏసీఎస్ సిబ్బంది నర్సింహులు, స్వామి, స్వప్న, నరేశ్, శ్యామల, ఏవో యాదగిరి, ఏఈవో విజ్ఞంభన, నాయకులు శశిధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సిద్ధిరాములు, మల్లయ్య, నాగలక్ష్మి, నర్సింహచారి, స్వామి, సత్తయ్య, బిక్యానాయక్, సంపత్‌రెడ్డి, రాజేశ్, రాజు, వాహిద్, ఆనందాస్ నరేశ్, బోయిని శ్రీశైలం, హరిదాస్, బోయిని స్వామి, గోవర్ధన్, ప్రవీణ్ ఉన్నారు.

# ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**'ఖేడ్' ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి**

బుజ్రాన్‌పల్లి సీసీరోడ్లకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

పెద్దశంకరంపేట, మార్చి 14 : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. గురువారం మండలపరిధిలోని కమలాపురం, ఆరెపల్లి, టెంకటి, బుజ్రాన్‌పల్లి గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో మంజూరైన సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. ప్రతి పల్లెను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమం లో నాయకులు రాయిని మధు, నారాగౌడ్, సత్యనారాయణ, విఠల్, దేవేందర్, రాజేందర్‌గౌడ్, పెర్‌మాల్‌గౌడ్, జైపాల్‌గౌడ్, మహేశ్‌గౌడ్, శివకుమార్ ఉన్నారు.

# పరీక్ష సమయంలో ఆందోళన చెందొద్దు

నిజాంపేట, మార్చి 14 : వార్షిక పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి, ఆందోళనకు గురికావొద్దని, కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ సూచించారు. నిజాంపేట మండలంలోని తిప్పనగుల్ల, బచ్చురాజ్‌పల్లి, కల్వకుంట, నార్లపూర్, రాంపూర్, చల్మెడ గ్రామాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను గురువారం జిల్లా విద్యాధికారి సందర్శించి, విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలన్నారు. పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకుంటూ సమయాన్ని వృథా చేయకూడదని చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. డీఈవో వెంట కల్వకుంట పాఠశాల హెచ్ఎం రవీందర్, ఉపాధ్యాయుడు సీహెచ్ ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

# వస్తు విక్రయాల్లో మోసాలకు అడ్డుకట్ట

**రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు శంకర్‌లాల్ చౌరాసియా**

సదస్సులో మాట్లాడుతున్న శంకర్‌లాల్ చౌరాసియా

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 14 : ప్రస్తుతం డిజిటల్ సమాజంలో వినియోగదారులు ఎన్నో మోసాలకు గురవుతున్నారు.. ఉత్పత్తిదారుడు, అమ్మకందారుడు ఎక్కడా కనిపించని ఆన్‌లైన్ యుగంలో వినియోగదారులకు వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం అండగా ఉంటుందని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు శంకర్‌లాల్ చౌరాసియా తెలిపారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా గురువారం మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ హుస్సేన్ అధ్యక్షతన ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో చౌరాసియా మాట్లాడుతూ... వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం పేదలకు వజ్రాయుధం అన్నారు. ఆన్‌లైన్ మార్కెట్‌లో వినియోగదారులు మోసాలకు గురయ్యే అవకాశం ఉంటుందని, కొనుగోళ్ల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఈ పరిస్థితుల్లో వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం ద్వారా రక్షణ పొందవచ్చన్నారు. మోసపూరిత ప్రకటనలకు మోసపోవద్దని సూచించారు. కొనుగోలు చేసిన వస్తువుల్లో నాణ్యతా లోపాలు ఉంటే ప్రశ్నించడం సామాజిక బాధ్యత అన్నారు. సదస్సులో అధ్యాపకులు సుధాకర్ శరత్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, హరిత, నిదర్శిని, రఫిక్, చంద్రశేఖర్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# 'ఖిల్లా' మున్సిపాలిటీకి నిధులు మంజూరు

- రూ. 25.80కోట్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే
- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సుప్రభాతరావు

రామాయంపేటలో మాట్లాడుతున్న టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సుప్రభాతరావు

రామాయంపేట, మార్చి 14 : రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి టీయూఎఫ్ఐడీసీ ద్వారా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు రూ. 25.80కోట్లను మంజూరు చేశారని పీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు, మాజీ ఎంపీపీ ఏసుగారి రమేశ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం రామాయంపేటలో మాట్లాడారు. ఎమ్మెల్యే రోహిత్‌రావు విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం రామాయంపేట పట్టణాభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించిందన్నారు. పట్టణంలోని సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లతో పాటు సంఘాల కమ్యూనిటీ హాళ్లు, ఫిషరీస్ భవనం, రోడ్డు నిర్మాణాలకు నిధులను ఖర్చు చేస్తారని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు అల్లాడి వెంకటేశ్, నాయకులు చింతల స్వామి, సుంకోజు దామోదర్, బైరం కుమార్, గొల్ల రమేశ్, వినయ్‌సాగర్, నరేశ్, చింతల నరేశ్, అశోక్‌నాయక్, దేవుని రంజిత్, భానుప్రసాద్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌గా రేణుక

ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌తో సీడీపీవో హేమభార్గవి తదితరులు

శివ్వంపేట, మార్చి 14 : మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో రాష్ట్ర ఉత్తమ అంగన్‌వాడీ టీచర్లకు అవార్డులను రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క అందజేశారు. శివ్వంపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ రేణుక ఉత్తమ అంగన్‌వాడీ టీచర్ అవార్డు అందజేశారు. ఈ మేరకు అంగన్‌వాడీ టీచర్ రేణుకను సీడీపీవో హేమభార్గవితోపాటు అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు అభినందించారు.

# ఆర్ఎస్పీ బహిరంగ క్షమాపణ చెప్పాలి

**ధర్మసమాజ్ పార్టీ స్టేట్ సెక్రెటరీ అన్నెల లక్ష్మణ్**

మెదక్, మార్చి 14 (నమస్తే తెలంగాణ) : ధర్మసమాజ్ పార్టీ అధినేత డాక్టర్ విశారదన్ మహారాజ్‌పై అనవసరంగా విమర్శలు చేసిన బీఎస్పీ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ 48 గంటల్లో బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ధర్మసమాజ్ పార్టీ స్టేట్ సెక్రెటరీ అన్నెల లక్ష్మణ్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆర్ఎస్పీ వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఎన్నికల ప్రచారంలో హెలికాప్టర్‌లో తిరిగి పబ్లిసిటీ చేసుకున్నా బీఎస్పీకి గతంలో వచ్చిన ఓట్ల కన్నా లక్షన్నర ఓట్లు తగ్గాయని విమర్శించారు. నీ ఒక్కడి కోసం కోట్ల మంది బహుజనుల ఆత్మగౌరవాన్ని ఇతరులకు తాకట్టు పెట్టి ఎంపీ టికెట్ తెచ్చుకున్న ఆర్ఎస్పీ ముందుగా క్షమాపణ చెప్పాలన్నారు. బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరాం అడుగుజాడల్లో నడుస్తున్న విశారదన్ మహారాజ్‌ను రాజకీయ సన్యాసం తీసుకోవాల నడం ఆర్ఎస్పీ దిగజారుడు తనాన్ని చూపిస్తుందని వివరించారు. బహుజనులను నాయకులుగా తీర్చిదిద్దుతున్న విశారదన్‌పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని ఆర్ఎస్పీ బేషరతుగా క్షమాపణ చెప్పాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

# పంటలను పరిశీలించిన డీఏవో

మర్పల్లిలో జొన్న పంటను పరిశీలిస్తున్న ల్లా వ్యవసాయాధికారి గోవింద్

రేగోడ్, మార్చి 14 : మండల పరిధిలోని మర్పల్లి గ్రామంలో గురువారం యాసంగి పంటలను జిల్లా వ్యవసాయాధికారి గోవింద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జొన్న పంటను మొవ్వు పురుగు ఆశిస్తున్నదని పేర్కొన్నారు. మొవ్వు పురుగు నివారణకు క్లోరంత్రానిలిప్రోల్ 80 ఎంఎల్ మందును ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. డీఏవో వెంట ఏవో జావిద్, ఏఈవోలు, రైతులు ఉన్నారు.

# తూప్రాన్ మున్సిపల్ సాధారణ, బడ్జెట్ సమావేశాలు

సమావేశంలో పాల్గొన్న ఇన్‌చార్జి మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్

తూప్రాన్, మార్చి 14 : మున్సిపల్ సాధారణ, బడ్జెట్ సమావేశాలను గురువారం ఇన్‌చార్జి చైర్మన్ నందాల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఉదయం 11 గంటలకు బడ్జెట్ సమావేశాలు నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి అంచనా వేసిన మొత్తం ఆదాయం (సాధారణ నిధులు, గ్రాంట్లతో కలుపుకుని) రూ. 1679.20 లక్షలు. కాగా, అంచనా వేసిన మొత్తం వ్యయం రూ.1652.46 లక్షలుగా లెక్కకట్టారు. సాధారణ సమావేశంలో తూప్రాన్ బస్టాండ్ నుంచి కరీంగూడ వరకు డివైడర్ మరమ్మతులు, గాంధీనగర్‌లో గాంధీ విగ్రహం ఏర్పాటు, ప్రధాన కూడళ్లలో హైమాస్ట్ లైట్ల ఏర్పాటుపై సభ్యులు చర్చించి, ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఖాజామొయిజుద్దీన్, మేనేజర్ రఘువరన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 14 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో సైతం రాణించాలని మెదక్ డీఎస్పీ రాజేశ్ సూచించారు. జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ పాఠశాల ఆవరణలో గురువారం జిల్లాస్థాయి తైక్వాండో పోటీలు నిర్వహించారు. విజేతలకు డీఎస్పీ రాజేశ్ ప్రశంసాపత్రాలతోపాటు బెల్టులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థికి చదువు ఎంతో ముఖ్యమో శరీరానికి వ్యాయామం సైతం అంతే ముఖ్యమన్నారు. సిద్ధార్థ పాఠశాల విస్థల అధినేత శ్రీనివాస్ చౌదరి మాట్లాడుతూ.. చదువుతో పాటు ఆటలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సిద్ధార్థ పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి, తైక్వాండో మాస్టర్లు ప్రవీణ్‌కుమార్, కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# షీటీమ్, సైబర్ క్రైమ్స్‌పై అవగాహన

తూప్రాన్, మార్చి 14 : ఎస్పీ డాక్టర్ బాల స్వామి ఆదేశాలతో 'మేలుకొలుపు కళాబృందం' ఆధ్వర్యంలో తూప్రాన్ పోలీసులు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో షీటీమ్, సైబర్ నేరాలపై విద్యార్థులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రేమ పేరుతో చేసే మోసాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, హెల్మెట్ ప్రాధాన్యత, సెల్ ఫోన్ వినియోగం – అనర్థాలు, చదువు విలువ, తల్లిదండ్రుల విలువ, బాల్య వివాహాల నివారణ, మత్తు పదార్థాల వినియోగ నష్టాలు, మూఢ నమ్మకాల నివారణ, సైబర్ నేరాలు, షీటీం ప్రాధాన్యతపై 'మేలుకొలుపు కళాబృందం' తమ ఆట పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఎస్సై యాదగిరి, ఏఎస్సై లక్ష్మి, పోలీస్ కళా బృందం ఇన్‌చార్జి, హెడ్ కానిస్టేబుల్ సురేందర్, షీటీం సభ్యురాలు స్వరూప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హత్య చేసిన వ్యక్తికి జీవిత ఖైదు

మెదక్ అర్బన్,మార్చి 14 : బంగారు నగల కోసం మహిళను కట్టెతో కొట్టి నైలాన్ తాడుతో ఊరేసి చంపిన నిందితుడికి జీవిత ఖైదుతోపాటు రూ.15000 జరిమానా జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద విధించినట్లు ఎస్పీ డాక్టర్ బాలస్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చిన్నశంకరంపేట మండలం చందంపేటకు చెందిన వడియారం నాగయ్య భార్య, పిల్లలతోపాటు తల్లితో కలిసి ఉంటున్నాడు. 28 జనవరి 2023 రోజు నాగయ్య ఆరోగ్యం బాగా లేకపోవడంతో హైదరాబాద్‌కి వెళ్లి, తిరిగి ఇంటికి వచ్చాడు. ఇంట్లో తల్లి ఎల్లమ్మ కనిపించలేదు. ఆదే సమయంలో గ్రామ మస్కూరి కీలక సమాచారం ఇచ్చాడు. మేకల సిద్ధిరాములు ఇంటి దగ్గర నుంచి వెళ్తున్న సమయంలో నన్ను చూసి పరిగెత్తాడని చెప్పాడు. వెంటనే నాగయ్య స్థానికులతో కలిసి సిద్ధిరాములు ఇంటికి వెళ్లి, చూశారు. ఎల్లమ్మ తల, ముఖంపై రక్తగాయాలు ఉండడంతోపాటు నైలాన్ తాడుతో ఊరేసి చంపినట్లుగా గుర్తించారు. వెంటనే నాగయ్య చిన్నశంకరంపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు పూర్తి ఆధారాలు సేకరించి, సిద్ధిరాములపై కేసు నమోదు చేసి, కోర్టుకు రిమాండ్ చేశారు. పూర్తి సాక్ష్యాధారాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిందితుడైన మేకల సిద్ధిరాములకు జీవితఖైదుతోపాటు రూ.15000 జరిమానా విధించారు. నిందితుడికి శిక్షపడేలా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఫజల్ అహ్మద్, ఎస్సై నారాయణ, కోర్ట్ లైజనింగ్ అధికారి మల్లారెడ్డి, కోర్ట్ కానిస్టేబుల్ రవీందర్‌గౌడ్, చంద్రం తదితరులు ఎస్పీ బాలస్వామి అభినందించారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



రేగోడ్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులైన విద్యార్థులు

రేగోడ్, మార్చి 14 : మండల పరిధిలోని రేగోడ్, గజవాడలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు గురువారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు అంజిబాబు, అశోక్, సందీప్, నవీన్, స్వాతి, స్వప్న, ప్రేమ్‌ప్రసాద్, వెంకటయ్య, హబీబ్, స్వరూపారాణి, ఉదయ్‌కుమార్, ప్రతాప్, విఠల్ పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవాలి

నర్సాపూర్ కోర్టులో లోక్ అదాలత్ నిర్వహిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి అనిత

నర్సాపూర్, మార్చి 14 : లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి అనిత సూచించారు. రాష్ట్ర న్యాయసేవా అధికార సంస్థ ఆదేశాలతో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని గురువారం నర్సాపూర్ కోర్టులో నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి అనిత మాట్లాడుతూ.. రాజీ చేయదగ్గ కేసుల్లో కక్షిదారులు లోక్‌అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవాలన్నారు. పోలీస్ అధికారులు రాజీ చేయదగ్గ కేసుల పరిష్కారానికి సహకరించాలని సూచించారు. లోక్‌అదాలత్‌లో సీఐ జాన్‌రెడ్డి, లోక్‌అదాలత్ బెంచ్ మెంబర్ మధుశ్రీ, న్యాయవాది స్వరూపరాణి, ఎస్సైలు పుష్పరాజ్, రంజిత్‌రెడ్డి, మైపాల్‌రెడ్డి, ఎక్సైజ్ ఎస్సై అరుణ, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## ఆలయ ధర్మకర్తల కమిటీకి నోటిఫికేషన్

శివ్వంపేట, మార్చి 14 : శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్ల పంచాయతీలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి దేవాలయానికి నూతన ధర్మకర్తల కమిటీ ఏర్పాటు కానున్నది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆలయ ధర్మకర్తల కమిటీ ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఆలయ ఈవో సార శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు జిల్లా దేవాదాయధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కార్యాలయంలో 20 రోజుల్లో దరఖాస్తు చేసుకోవాలని ఈవో శ్రీనివాస్ కోరారు.

## దళితుల భూములకు పొజిషన్ చూపాలి

శివ్వంపేట, మార్చి 14 : మండలంలోని కొంతాన్‌పల్లి గ్రామానికి చెందిన దళితుల భూములకు పొజిషన్ చూపాలని పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకటరాంరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొంతాన్‌పల్లిలోని దళితులకు సర్వేనంబర్ 338, 339లో 32 ఎకరాల భూమి ఉందన్నారు. దళితులకు పొజిషన్ చూపించాలని గురువారం దళితులతో కలిసి వెంకటరాంరెడ్డి డిప్యూటీ తహసీల్దార్ షబ్బీర్‌కు వినతిపత్రం అందజేశారు.

## ధర్మారం(డీ)లో వైద్యశిబిరం

రామాయంపేట, మార్చి 14 : వేసవిలో ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ధర్మారం(డీ) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ హరిప్రియ సూచించారు. గురువారం ధర్మారం(డీ) ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యశిబిరం నిర్వహించారు. వేసవిలో ఎక్కువ శాతం దగ్గు, జులబు, కీళ్ల నొప్పులు, చిన్న పిల్లలు ఉబ్బసంతో బాధపడుతారన్నారు. ధర్మారం పీహెచ్‌సీలో నిజాంపేట, రామాయంపేట మండలంలో వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు ప్రతిరోజూ వైద్యపరీక్షలు చేయించుకుంటున్నారని తెలిపారు.

## పరీక్ష ప్యాడ్లు పంపిణీ

నర్సాపూర్, మార్చి 14 : మండల పరిధిలోని రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చార్ల మాణయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మణిదీప్ పదో తరగతి విద్యార్థులకు గురువారం పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ఉపాధ్యాయులు ఉన్నారు.

## కార్పొరేషన్ల ఏర్పాటుతో సామాజిక న్యాయం

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 14 : కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేషన్లను ఏర్పాటు చేసి, ప్రతి వర్గానికి సామాజిక న్యాయం చేస్తున్నదని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హఫీజొద్దీన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్పొరేషన్లతో కులాల వారీగా న్యాయం జరుగుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందన్నారు.

## ముగిసిన ఇంటర్ పరీక్షలు

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 14 : జిల్లాలో గురువారం ఇంటర్ పరీక్షలు ముగిశాయి. ఫిబ్రవరి 27 నుంచి ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు మార్చి 13న ప్రథమ, 14న ద్వితీయ సంవత్సరం పరీక్షలు పూర్తయ్యాయి. ఇప్పటి వరకు పుస్తకాలతో కుస్తీ పట్టిన విద్యార్థులు పరీక్షలు ముగిసిన ఆనందంతో పరీక్ష కేంద్రాల వద్ద కేరింతలతో సందడి చేశారు. గురుకులాలు, వసతిగృహాల్లో ఉంటూ చదివిన విద్యార్థులు పరీక్షలు ముగియడంతో ఇంటబాట పట్టారు. గురువారం జరిగిన కెమిస్ట్రీ, కామర్స్ పరీక్షలకు జిల్లావ్యాప్తంగా 7,285 మందికి 6,834 మంది హాజరు కాగా 451 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు జిల్లా ఇంటర్ నోడల్ అధికారి సత్యనారాయణ తెలిపారు. జిల్లావ్యాప్తంగా 94 శాతం విద్యార్థులు హాజరైనట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడా డిబార్ లేదా మాల్‌ప్రాక్టిస్ ఘటనలు జరగలేదన్నారు.

## 'పేట'లో బీజేపీ శ్రేణుల సంబురాలు

రామాయంపేట, మార్చి 14 : మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ టికెట్‌ను దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు కేటాయించడంతో రామాయంపేటలో బీజేపీ నాయకులు గురువారం సంబురాలు చేసుకున్నారు. వివేకానంద విగ్రహం వద్ద పటాకులు కాల్చుతూ జాతీయ రహదారిపై స్వీట్లు పంపిణీ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో రఘునందన్‌రావు విజయం సాధిస్తారన్నారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణాధ్యక్షుడు శంకర్‌గౌడ్, నాయకులు దయానంద్‌రెడ్డి, నరేందర్‌తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

That the General Public are hereby informed that my client Swathi Mudunuri W/o. M.Suresh Kumar Raju R/o. C-134, Aapurupa Colony, Near A.S.R.Statue, Quthbullapur, Medchal - Malkajgiri District, while she was travelling on 12-03-2024 from Kallakal Village to Manoharabad Village on passenger Auto, when she get down at Bus Stop of Manoharabad, she came to know that she lost original signed cheques vide cheque Nos.023187, 023188, 023190, 023191, 023192, 023193, 023194, 023195, 023198 to 023220 of Axis Bank, KPHB Road No.1 Branch, Hyderabad vide Account No. 920020049251727 of M/s. Akshayanidhi Constructions, which are kept in cover, and my client unable to traced the said cheques, it is lost beyond recovery, in case if it is traced out in future, by any person or persons, hand over the same to me or my client, if anybody misused the above said cheques, they are liable for punishment as per law.

**T.SATYANARAYANA** Advocate
Office : Shop No.3, Beside Police Station, N.H-44, Medchal Village & Mandal, Medchal - Malkajgiri District, Telangana State, Cell: 98484-66533